క్లుప్తంగా

సమగ్రశిక్షా ఉద్యోగుల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు

తొగుట(దుబ్బాక): మరణించిన తోటి ఉద్యోగుల కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు వెళ్లిన వారిని పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గమని సమగ్రశిక్షా ఉద్యోగులు మండిపడ్డారు. తమ సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి శనివారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేగుంట మండలంలో విధులు నిర్వహిస్తున్న సమగ్రశిక్షా ఉద్యోగులు ప్రమాదంలో శుక్రవారం మృతి చెందారని, అక్కడికి వెళ్లిన వారిని అరెస్టు చేయడం సరికాదన్నారు. అలాగే ప్రభుత్వం మొండివైఖరిని విడనాడి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

కల్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు



పరిశీలిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

మద్దూరు(హుస్నాబాద్): దూల్మిట్ట మండలంలోని బెక్కల్ రామలింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఆలయ చైర్మన్ మల్లేశం చెప్పారు. శనివారం ఆయన మాట్లాడుతూ సోమవారం జరిగే స్వామివారి కల్యాణ మహోత్సవానికి హాజరయ్యే భక్తులకు తాగునీరు, వైద్య సదుపాయం కల్పించామన్నారు. కార్యక్రమంలో ఆయాల డైరెక్టర్ పురుషోత్తంరెడ్డి, అర్చకులు శివప్ప తదితరులు పాల్గొన్నారు.

ఇసుక తరలించొద్దు



వాగు వద్ద మాట్లాడుతున్న రైతులు

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని ఆకునూరు శివారు రుద్రాయపల్లి వాగు నుంచి ఇసుక తరలింపును నిలిపివేయాలని పలువురు రైతులు డిమాండ్ చేశారు. శనివారం వారు మాట్లాడుతూ రుద్రాయపల్లి వాగు నుంచి సీసీ రోడ్ల నిర్మాణం పేరుతో ఇసుకను తరలిస్తే భూగర్భ జలాలు తగ్గి తమ పొలాలు ఎండిపోతాయన్నారు. కార్యక్రమంలో రైతులు కనకయ్య, యాదయ్య, సత్తయ్య, చంద్రయ్య, శీను, రాజిరెడ్డి, రాజిరెడ్డి, యాదయ్య, నీల యాదయ్య, కనకయ్య పాల్గొన్నారు.

ప్రశ్నిస్తే అక్రమ కేసులు



మాట్లాడుతున్న అహ్మద్

మిరుదొడ్డి(దుబ్బాక): ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ప్రశ్నించేవారిపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతోందని మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండీ అహ్మద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదన్నారు. ఈ విషయంపై మంత్రి కొండా సురేఖను ప్రశ్నిస్తే తమపై పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేశారని వాపోయారు. కార్యక్రమంలో రవి, శ్రీనివాస్‌గౌడ్, యాదవ్, శేఖర్, సురేశ్, నరేశ్, మురళి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సిరిసిల్ల రాజయ్య పరామర్శ



కొండల్‌రెడ్డిని పరామర్శిస్తున్న రాజయ్య

మద్దూరు(హుస్నాబాద్): ఉమ్మడి మద్దూరు మండల మాజీ జెడ్పీటీసీ గిరి కొండల్‌రెడ్డి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ఆయనను శనివారం పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పాఠశాలకు పూర్వ వైభవం

మండలంలోనే మొట్ట మొదటి ఉన్నత పాఠశాల ఐనాపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల. 75 సంవత్సరాలుగా పరిసర ప్రాంత విద్యార్థులకు మంచి విద్యను అందించి, ఎందరినో ఉన్నత స్థానాలకు చేర్చింది. కానీ కొంత కాలంగా నిర్లక్ష్యానికి గురవుతోంది.

- ఐనాపూర్ స్కూల్‌కు మహర్దశ
- దశ మార్చిన విద్యాశాఖ డైరెక్టర్
- కొంత కాలంగా ఆదరణకు దూరం
- ఇప్పుడు మరిన్ని వసతులు కల్పన



పాఠశాలలో విద్యార్థులతో కలసి భోజనం చేస్తున్న రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి(ఫైల్)

కొమురవెల్లి(సిద్దిపేట): ఇటీవల కొందరు ఉపాధ్యాయుల చొరవతో పాఠశాలలో నిర్వహించిన ఓ కార్యక్రమానికి తెలంగాణ విద్యాశాఖ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డిని ఆహ్వానించారు. ఆ కార్యక్రమానికి ఆయన జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డితో కలసి హాజరయ్యారు. దీంతో పాఠశాల దశ తిరిగింది. ఆయన పాఠశాలను పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాలలో మౌలిక వసతులపై ఆరా తీశారు. వెంటనే విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందేందుకు కావల్సిన సదుపాయాలను ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.

నిధుల కేటాయింపు

ప్రస్తుతం పాఠశాలలో సుమారు 167 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. టాయిలెట్లు, ప్రహరీ నిర్మాణం, సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌లు, పాఠశాలకు రంగులు వేయడం లాంటి వాటికి నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. దీంతో పాఠశాల పూర్వ వైభవాన్ని సంతరించుకోనుంది. రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ తమ గ్రామానికి చెందిన పాఠశాలకు నిధులు కేటాయించడంపై విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ విన్నపాన్ని మన్నించి పాఠశాలకు వచ్చిన విద్యాశాఖ డైరెక్టర్‌కు గ్రామస్తులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.



ల్యాబ్ పరిశీలన



అందంగా తీర్చిదిద్దిన ఐనాపూర్ పాఠశాల

చాలా సంతోషంగా ఉంది



మా పాఠశాలకు రాష్ట్ర విద్యాశాఖ సంచాలకుడు వచ్చి తమతో మాట్లాడడం, కలిసి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉంది. అంతే కాకుండా పాఠశాల ప్రహరీ నిర్మాణానికి నిధులు కేటాయించడం, సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తామని చెప్పడం మరింత ఆనందంగా ఉంది.

– ఎం.తేజశ్విని, 10వ తరగతి విద్యార్థిని

గ్రామస్తులు సహకరించాలి



ఎంతో మందికి విద్యా బుద్ధులు నేర్పిన ఈ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు సహకరించాలి. అదే విధంగా ప్రైవేటుకు పాఠశాలలకు దీటుగా ఉన్న ఈ స్కూల్‌లోనే తమ పిల్లలను చేర్పించాలి. గ్రామస్తుల సహకారంతో పాఠశాలను మరింత అభివృద్ధి చేస్తాం

– జి.శ్రీనివాస్ రెడ్డి, హెచ్‌ఎం

టీచర్లకు అండగా ఉండే వ్యక్తి మల్లారెడ్డి

బిస్మాట్ రాష్ట్ర నేత శేఖర్‌రెడ్డి

సిద్దిపేటకమాన్: టీచర్లకు అండగా ఉండే వ్యక్తి మల్లారెడ్డి అని బడ్జెట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(బిస్మాట్) రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపతి శేఖర్‌రెడ్డి అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి జగ్గు మల్లారెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. ఉమ్మడి మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్లారెడ్డికి మద్దతు తెలుపుతున్నామన్నారు. కొంత మంది పదవులు అడ్డుపెట్టుకుని వ్యాపారాలు చేస్తున్నారని, కానీ మల్లారెడ్డి టీచర్లకు అండగా నిలబడే వ్యక్తి అన్నారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ మొదటి ప్రాధాన్యత ఓటువేసి తనను గెలిపించాలన్నారు. అందరికీ అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. సంఘం ప్రతినిధులు భగవాన్‌రెడ్డి, సత్యం, వెంకటేశ్, సికిందర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



మల్లారెడ్డిని సన్మానిస్తున్న బిస్మాట్ ప్రతినిధులు

రైతుల ఉసురు తీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



చెక్కులు అందిస్తున్న నాయకులు

కొమురవెల్లి(సిద్దిపేట): కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఉసురు తీస్తోందని బీఆర్ఎస్ నాయకుడు తలారి కిషన్ ఆరోపించారు. మండల కేంద్రంలో శనివారం పలువురు నాయకులతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తపాస్‌పల్లి రిజర్వాయర్ నుంచి స్థానికంగా ఉన్న చెరువులు నింపాలని కోరారు. రైతులు పంటలు ఎండిపోతుంటే అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని కాలువల ద్వారా సాగునీటిని అందించి రైతులను ఆదుకోవాలని, లేనిపక్షంలో రైతులతో కలసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం పలువురికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముత్యం నర్సింహులు, కిష్టయ్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు

మొక్కలు నాటిన వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్: మాజీ సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి శనివారం మొక్కలు నాటారు. సోమవారం కేసీఆర్ జన్మదినం సందర్భంగా ముందస్తుగా ఆయన ఈ విధంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలోనే తెలంగాణ సర్వతోముఖాభివృద్ధిని సాధించిందన్నారు. కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి, పీటీసీల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవీరవీందర్, నాయకులు మధు, నవాజ్‌మీరా, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న ప్రతాప్‌రెడ్డి తదితరులు

రేపు నీటి సరఫరా నిలిపివేత

గజ్వేల్: కొండపాక హెచ్ఎండబ్ల్యూఎస్ పంపింగ్ స్టేషన్ వద్ద ప్రధాన పైపులైన్‌కు మరమ్మతులు చేపడుతుండటం వల్ల 17, 18వ తేదీల్లో గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాల్లో మిషన్ భగీరథ తాగునీటి సరఫరాకు అంతరాయం ఉంటుందని ఆ శాఖ డివిజన్ డీఈ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సర్వే నమోదుకు అవకాశం

సిద్దిపేటజోన్: గతేడాది నవంబరులో ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో వివిధ కారణాల వల్ల వివరాలు తెలుపని వారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని దానిని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ అలాంటి వారి కోసం ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు మరోసారి అవకాశం ఇచ్చిందని, టోల్ ఫ్రీ నంబరు 040–21111111కు ఫోన్‌చేసి సర్వే కోసం అభ్యర్థన చేయాలని సూచించారు. అలాగే http://spcrurvey.cff.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు ఫారం డౌన్ లోడ్ చేసుకొని వివరాలు పూర్తిచేసి మున్సిపల్ కార్యాలయంలో అందించాలని సూచించారు.

పేదలను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

మిరుదొడ్డి(దుబ్బాక): నిరుపేదలను ఆదుకోవడంలో సీఎం రేవంత్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మిరుదొడ్డిలోని ఎర్రోల్ల శాంతవ్వ కూతురు అంజలి వివాహానికి రూ.10 వేలు అందించారు. అలాగే బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి 50 కిలోల బియ్యం అందజేశారు. వారి వెంట బాబు, మల్లయ్య, ఎల్లయ్య, కుమార్, కనకయ్య, చంద్రం, స్వామి తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

చిన్నకోడూరు(సిద్దిపేట): చంద్లాపూర్‌లో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 2 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ చాంద్ పాషా శనివారం పేర్కొన్నారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని తెలిపారు.

గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్

ఘనంగా జయంతి ఉత్సవాలు

- బోగ్ బండార్, ర్యాలీలు నిర్వహించిన బంజారాలు
- నివాళులర్పించిన నేతలు, అధికారులు



కోహెడ(హుస్నాబాద్): సంత్ సేవాలాల్ చిత్రపటం వద్ద బోగ్ బండార్ నిర్వహిస్తున్న గిరిజనులు

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి ఉత్సవాలను అన్ని మండలాల్లోను శనివారం ఘనంగా నిర్వహించారు. గిరిజనులు, వివిధ నాయకులు, అధికారులు సేవాలాల్ చిత్రపటాల వద్ద ఘనంగా నివాళులర్పించారు. తమ సంప్రదాయ నృత్యాలతో గిరిజనులు ర్యాలీలు నిర్వహించారు. సంత్ సేవాలాల్ మహరాజ్ గిరిజనుల ఆరాధ్య దైవం అని పలువురు వక్తలు కొనియాడారు.



దుబ్బాక: మాట్లాడుతున్న సీఐ శ్రీనివాస్



దుబ్బాక: నృత్యాలతో గిరిజనుల సందడి



వర్గల్(గజ్వేల్): సేవాలాల్ చిత్రపటంతో బంజారాల ఊరేగింపు



కోహెడ(హుస్నాబాద్): ర్యాలీలో సందడి

రుణాల సద్వినియోగంతోనే అభివృద్ధి

గజ్వేల్‌రూరల్: రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని డీసీసీబీ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ సౌభాగ్య అన్నారు. మండల పరిధిలోని అహ్మదీపూర్‌లో శనివారం డీసీసీబీ(జిల్లా సహకార కేంద్ర బ్యాంకు) ఆధ్వర్యంలో గ్రామస్తులు, రైతులకు తమ బ్యాంకు ద్వారా అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డీసీసీబీ బ్యాంకు ద్వారా కొత్తగా ఫిక్సిడ్ డిపాజిట్ స్కీమ్ అందుబాటులోకి వచ్చిందని, ఇతర బ్యాంకుల కంటే ఎక్కువ వడ్డీ అందించడంతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. అదే విధంగా పొదుపు ఖాతాలకు లాకర్ సౌకర్యం, ఫోన్‌పే, గుగూల్‌పే, యూపీఐ వంటి సౌకర్యాలున్నాయని చెప్పారు. రెండెకరాలపైబడి పట్టా భూమి ఉన్న రైతులకు రూ.20లక్షల నుంచి రూ.50లక్షల వరకు రుణం మంజూరు చేస్తామని చెప్పారు. అదే విధంగా రైతు నేస్తం, పాడి పరిశ్రమ, కోళ్ల ఫారం, గొర్రెల పెంపకం, కూరగాయల సాగు, ట్రాక్టర్లు, హార్వెస్టర్‌లు, బోరు మోటార్లతో పాటు ఎడ్యుకేషన్ లోన్స్, స్వయం సంఘాల మహిళలకు రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్లు రాజశేఖర్, శ్రీకాంత్, పీఈసీఎస్ సీఈఓ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సౌభాగ్య

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధం

సీపీఐ జిల్లా నేత మంద పవన్



మాట్లాడుతున్న పవన్

జగదేవ్‌పూర్(గజ్వేల్): రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి సీపీఐ సిద్ధంగా ఉన్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్ చెప్పారు. మండలంలోని తిగుల్ గ్రామంలో శనివారం ఆయన పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీపీఐ వందేళ్లలో చేసిన కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. నాటి నుంచి నేటి వరకు పార్టీ పేదల పక్షాన పోరాటం చేస్తోందని చెప్పారు. కాంగ్రెస్‌తో మిత్రపక్షం ఉన్నందున పొత్తుకు కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం కుట్ర రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. ప్రజల కోసం పనిచేసే పార్టీలను కనుమరుగు చేయాలని చూస్తుందని ఆరోపించారు. సమావేశంలో రాష్ట్ర, జిల్లా నాయకులు దయానంద్‌రెడ్డి, కృష్ణమూర్తి, భిక్షపతి, నర్సింహారెడ్డి, ఎల్లారెడ్డి, జనార్దన్, లింగం, సైదయ్య, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూపర్‌వైజర్‌పై చర్యలు తీసుకోండి

దుబ్బాక: ఐసీడీఎస్ పరిధిలోని తొగుట మండల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లను వేధిస్తున్న సూపర్‌వైజర్ అమ్తుల్‌పై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా నేత భాస్కర్ డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఐసీడీఎస్ కార్యాలయంలో శనివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్‌వైజర్ వ్యక్తిగత కక్షలతో హెల్పర్ లక్ష్మిని వేధింపులకు గురిచేయడం సరైందికాదన్నారు. గతంలోను సూపర్‌వైజర్ భర్త టీచర్లను బెదిరించిన సందర్భాలు ఉన్నాయని, ఈ ఘటనపై సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే ఆందోళన కార్యక్రమాలు ముమ్మరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్, సాజిద్ తదితరులు ఉన్నారు.



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

సంక్షిప్త వార్తలు

◆ దాడి చేసిన వారిని శిక్షించాలి

గజ్వేల్‌రూరల్: దళిత విద్యార్థి అయ్యసామిపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తమిళనాడులోని మానమధురైకి చెందిన దళిత విద్యార్థి అయ్యసామి తన బుల్లెట్ నడపడాన్ని జీర్ణించుకోలేని ఆదిపత్య కులాలకు చెందిన తోటి విద్యార్థులు నరికివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఏగొండస్వామి, చంద్రం, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

◆ పర్యావరణ రక్షణ అందరి బాధ్యత

సిద్దిపేటఅర్బన్: పర్యావరణాన్ని కాపాడే బాధ్యత అందరిపైనా ఉందని పర్యావరణ ప్రేమికుడు, ఎర్త్ లీడర్ అవార్డు గ్రహీత జ్ఞానేశ్వర్ అన్నారు. ఇతడ్కపల్లిలోని విద్యారణ్య ఆవాస విద్యాలయంలో పర్యావరణంపై విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. జీవ వైవిధ్యంపై అవగాహన ఉండాలన్నారు. హెచ్‌ఎం నవీన్ పాల్గొన్నారు.

◆ వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని గాంధీనగర్‌లో యువ క్రీడాకారులను ప్రోత్సహించడానికి వాలీబాల్ టోర్నమెంట్‌ను శనివారం ప్రారంభించారు. క్రీడాకారులకు హైదరాబాద్‌కు చెందిన పాపారావు క్రీడా దుస్తులను అందించారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.10వేలు, ద్వితీయ రూ.5వేలు, తృతీయ రూ.2,500ల నగదుతో పాటు ట్రోఫీలను ప్రదానం చేస్తామని నిర్వాహకులు సంపత్, రమేశ్ తెలిపారు. కార్యక్రమంలో వెంకట్వేరరావు, రాంబాబు, రాములునాయక్, రాజులు పాల్గొన్నారు.

◆ మృతుడి కుటుంబానికి సాయం

చిన్నకోడూరు(సిద్దిపేట): గ్రామానికి చెందిన నిరుపేద ముసుక చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మీసం మహేందర్ శనివారం ఆ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. 50 కిలోల బియ్యం, నగదు అందజేశారు. ఆయన వెంట నాయకులు పరశురాములు, రాజు, భూపతి రెడ్డి, గణేశ్ తదితరులు ఉన్నారు.

◆ వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

హుస్నాబాద్‌రూరల్: స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం హాజరై ఉత్సవ కార్యక్రమాలను వీక్షించారు. రెండో రోజు ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయిన ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు ప్రభాకర్‌రావు తెలిపారు.

◆ పోలింగ్ కేంద్రాల జాబితా విడుదల

నంగునూరు(సిద్దిపేట): స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు గాను పోలింగ్ కేంద్రాల తుది జాబితాను శనివారం అధికారులు విడుదల చేశారు. నంగునూరు మండలంలోని 11 ఎంపీటీసీ స్థానాలకు గాను ఎంపీడీఓ కార్యాలయంలో ఇటీవలే డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ఎలాంటి అభ్యంతరాలు రాకపోవడంతో పోలింగ్ కేంద్రాలను తుది జాబితాను రూపొందించి ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేశారు.

◆ అపరిచితుల మాటలు నమ్మొద్దు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): అపరిచితుల మాటలు నమ్మవద్దని టూటౌన్ ఎస్ఐ శ్రీనివాస్ సూచించారు. స్థానిక ఎస్ఆర్‌కే డిగ్రీ కళాశాల విద్యార్థినులకు శనివారం మహిళల రక్షణ, షీ టీం విధులు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, ఫోక్సో, సైబర్ నేరాలు, నూతన చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎవరైనా వేధింపులకు గురిచేస్తే వెంటనే డయల్ 100కు ఫోన్‌చేసి సమాచారం అందించాలన్నారు. షీ టీం ఏఎస్ఐ కిషన్, కానిస్టేబుల్స్ మమత, ప్రవీణ్, లక్ష్మీనారాయణ, ప్రిన్సిపాల్ రాజేంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

◆ రేపు ఇసుక వేలం

నంగునూరు(సిద్దిపేట): అక్కేనపల్లి పెద్దవాగు నుంచి అక్రమ రవాణాలో పట్టుబడ్డ ఇసుకను సోమవారం వేలం వేస్తాని తహసీల్దార్ సరిత తెలిపారు. రాజగోపాల్‌పేట పోలీసులు ఏడు ఇసుక డంపులను స్వాధీనం చేసుకుని తమకు అప్పగించారన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం వేస్తామని చెప్పారు.

◆ సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం

చేర్యాల(సిద్దిపేట): పీఏసీఎస్ చైర్మన్ల పదవీకాలం ఆరునెలలు పొడగించిన సందర్భంగా శనివారం స్థానిక కార్యాలయం ఆవరణలో చైర్మన్ మేర్గు కృష్ణాగౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం చైర్మన్ కృష్ణాగౌడ్ మాట్లాడుతూ పాలకవర్గ పదవీకాలం ముగుస్తున్నక్రమంలో మరో ఆరు నెలలు పెంచిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవకాశంతో రైతులకు మరింత సేవ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీనివాస్, డైరెక్టర్లు రవి, నర్సయ్య, జ్యోతి, బాల్‌రెడ్డి, నర్సింహులు, మాదవరెడ్డి, బాల్‌నర్సయ్య, వసంత, కమలాకర్ పాల్గొన్నారు.

◆ రైతు సంఘం అధ్యక్షుడిగా దయాకర్‌రెడ్డి

దుబ్బాక: పట్టణంలోని గన్నె రెడ్డి రైతు సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎంపికచేశారు. అధ్యక్షుడిగా దయాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా నారాయణరెడ్డి, క్యాషియర్‌గా నరేందర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా లింగారెడ్డి, కార్యదర్శిగా శ్రీనివాస్‌రెడ్డిని ఎంపికచేశారు. కార్యక్రమంలో మల్లారెడ్డి, సుధాకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, భూంరెడ్డి, పద్మారెడ్డి, సురేందర్‌రెడ్డి, వెంకటరాజిరెడ్డి, కుమార్ రెడ్డి, కొండల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.